# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ 14.0.2025 | 24 క్యారెట్లు 9,971.00 | కిలో వెండి 1,25,000 | 31 °C | సంపుటి:3 | సంచిక:196

www.vishalabharati.com


## ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాలు



3లో



## తీన్మార్ మల్లన్నను వదిలిపెట్టేది లేదు: ఎమ్మెల్సీ కవిత

**తీన్మార్ మల్లన్నపై ఎమ్మెల్సీ కవిత ఫిర్యాదు**

- వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలన్నారు
- జూబ్లీహిల్స్‌లోని గుత్తా నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు
- తెలంగాణలో ఆడబిడ్డలంటే ఎంతో గౌరవం ఉంటుందన్నారు
- రాజకీయాల్లోకి మహిళలు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది
- 24 గంటలు గడిచిన ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం అన్నారు

2లో

## కూలిన 'కోట'! మహానటుడు ఇకలేరు!



**తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం**

- సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు (83) కన్నుమూశారు
- ఆదివారం తెల్లవారుజామున 4గంటల సమయంలో ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు
- కృష్ణా జిల్లా కంకిపాడులో 1942 జులై 10న కోట శ్రీనివాసరావు జన్మించారు
- కోట మృతి తీవ్రంగా కలిచివేసిందని తెలంగాణ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు
- కోటా శ్రీనివాసరావు మృతిపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు
- కోట 750కి పైగా చిత్రాల్లో నటించారు

2 లో

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తెల్లవారుజామున 4గంటల సమయంలో ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు.



## తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితపై అనుచిత వ్యాఖ్యలు మేడిపల్లిలోని తీన్మార్ మల్లన్న ఆఫీసుపై దాడి బీసీ ఉద్యమం అంతా నాటకమే అన్న తీన్మార్ మల్లన్న ఈ వ్యాఖ్యలపై ఆమె అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు బీసీలకు ఏమొస్తే నీకెందుకు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు తీన్మార్ మల్లన్న గన్ మెన్ గాల్లోకి కొన్ని రౌండ్లు కాల్పులు జరిపారు

2 లో



## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్

విశాలభారతి, స్టేట్ బ్యూరో: చరిత్రాత్మకమైన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 4 గంటలకు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ద్వారాలు తెరిచారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి తొలిపూజ చేసి బోనం సమర్పించారు. అనంతరం సాధారణ భక్తులకు అమ్మవారిని దర్శించుకునేందుకు అనుమతించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎంకు ఆలయ సిబ్బంది

మిగతా 2 లో

- ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి
- ఉదయం 4 గంటలకు అమ్మవారి ద్వారాలు తెరిచారు
- మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి తొలిపూజ చేసి బోనం సమర్పించారు
- అనంతరం సాధారణ భక్తులకు అమ్మవారిని దర్శించుకునేందుకు అనుమతించారు
- కమి రేవంత్‌రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు



## తెలంగాణలో కల్లు బ్యాన్..?

**రాష్ట్ర వ్యాప్తంగా కల్లు కాంపౌండ్ లపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు**

- కల్లు కాంపౌండ్‌ల నిర్వహణ, కల్లు అమ్మకాలపై పరిశీలన
- జీహెచ్ఎంసీ పరిధిలో 3 కల్లు కాంపౌండ్‌లపై ఇప్పటికే కేసులు నమోదు
- ముషీరాబాద్ లో అనుమతులు లేని కల్లు కాంపౌండ్‌ను అధికారులు సీజ్ చేశారు
- కల్లును బ్యాన్ చేయాలని పలు సంఘాలు పట్టుబడుతున్నాయి

విశాలభారతి, స్టేట్ బ్యూరో: కల్లు.. తెలంగాణ సంప్రదాయాల్లో ఒకటి. రాష్ట్ర సంస్కృతిలో భాగం కల్లు. తరాలు మారినా తరగని క్రేజ్ ఒక్క కల్లుకే ఉంది. ఇప్పటికీ గ్రామాల్లో పొద్దటి కల్లు తాగందే.. ఏ పనీ చేయరు. అంతలా మన జీవన

మిగతా 2 లో

## పదేళ్ల తర్వాత.. కొత్త రేషన్‌కార్డులు

- సోమవారం కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నారు
- సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్‌కార్డులు
- సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని కార్డులు జారీచేయనున్న సీఎం
- జనవరి 26 తర్వాత మొదలైన కొత్త కార్డుల జారీ ప్రక్రియ
- కొత్తగా హా 5,61343 రేషన్‌కార్డులు అందజేస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు



విశాలభారతి, స్టేట్ బ్యూరో: రాష్ట్రంలో దశాబ్ద కాలం తర్వాత అధికారికంగా సోమవారం కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్‌కార్డులు జారీ చేయనున్నారు. మంత్రులు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల

మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
vishalabharathi Telugu Daily
సోమవారం
14.0.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com


## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)
పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ఈటల రాజేందర్ దర్శించుకున్నారు. అనాదిగా హైదరాబాద్‌లో బోనాల పరంపర కొనసాగుతుందన్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. ఆదివారం బోనాలు, సోమవారం రంగం కార్యక్రమంలో భాగంగా భవిష్యవాణి ఉంటుంది. తెలంగాణ నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు పాల్గొనే బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం ఆరు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఇందులో రెండు క్యూలైన్లు బోనాలతో వచ్చే మహిళల కోసం, ఒకటి వీఐపీ పాస్‌లతో వచ్చే వారికి, మిగతావి సాధారణ భక్తులకు కేటాయించారు. బోనాలతో వచ్చే మహిళలతోపాటు ఐదుగురు కుటుంబ సభ్యులను అనుమతిస్తారు. దేవదాయ శాఖ అధికారులు దేవాలయం మొత్తం రంగులు, పువ్వులు, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు 24 గంటలు పారిశుధ్య పనులు నిర్వహించేలా సిబ్బందిని నియమించారు. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు. జలమండలి అధికారులు ఐదు ప్రాంతాల్లో మంచినీటి శిబిరాలను ఏర్పాటు చేసి వాటర్‌బాటిళ్లు, మంచినీటి ప్యాకెట్లు అందించనున్నారు. మహంకాళి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో డీఎంఅండ్‌హెచ్‌వో ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి డాక్టర్లను అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్స్‌లను సిద్ధంగా పెట్టారు. సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో భక్తులను అలరించేందుకు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కళాకారులతో కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. శివసత్తులు, జోగినుల కోసం అధికారులు ప్రత్యేక సమయాన్ని కేటాయించారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు వారికి ప్రత్యేకంగా అనుమతిస్తారు. ఆ సమయంలో తమ సంప్రదాయ పద్ధతిలో వచ్చి అమ్మవారిని దర్శించుకోవచ్చు. బాటా వైపు నుంచి క్యూలైన్లలో కాకుండా నేరుగా ఆర్చ్ గేటు వరకు అనుమతిస్తారు.

# కూలిన 'కోట'.. మహానటుడు ఇకలేరు!

(మొదటి పేజీ తరువాయి)
కృష్ణా జిల్లా కంకిపాడులో 1942 జులై 10న కోట శ్రీనివాసరావు జన్మించారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు.. రంగస్థల నటుడిగా ఎన్నో ఏళ్లపాటు అలరించారు. 1978లో 'ప్రాణం ఖరీదు' సినిమాతో సినీరంగ ప్రవేశం చేశారు. తమిళ, హిందీ, కన్నడ చిత్రాల్లో నటించిన కోట.. 750కి పైగా చిత్రాల్లో నటించారు.

టైమింగ్, పంచ్ డైలాగ్‌లతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న ప్రతినాయక శిఖరం కోట శ్రీనివాసరావు. వందల సినిమాల తెరవేల్పు. ఒకవైపు భయపెడుతూనే మరోవైపు వికట్టహాసాన్ని ప్రదర్శిస్తూ విలక్షణ నటనకు వెండితెరపై కొత్త పరిమళాన్ని అద్దారు. హాస్యనటుడిగా నవ్వులు పూయించడంలో ఆయనకు ఆయనే సాటి. విలన్ పాత్రల ఇతిహాసం ఆయన. కోట మాటలు థియేటర్లలో డైనమైట్లలా పేలాయి. సంప్రదాయ విలన్ల కట్టుబాట్లను చెరిపేసి, తనదైన విలనీజానికి దారులు చెరిచి తెలుగునాట విలక్షణ నటకు 'కోట' గుమ్మంలా నిలిచారు.

మద్రాసు ప్రెసిడెన్సీలోని బెజవాడ దగ్గర కంకిపాడు అనే ఊరులో జన్మించారు కోట శ్రీనివాసరావు. ఆయన తండ్రి డాక్టర్ కోట సీతారామాంజనేయులు. డిగ్రీ చదువు పూర్తయ్యాక, కోటకు భాగ్యనగరంలోని నారాయణగూడ స్టేట్ బ్యాంకులో ఉద్యోగం లభించింది. అయితే బ్యాంకులో లక్షలు లెక్కబెట్టినా, ఆయన మనసంతా నటనపైనే ఉండేది. నాటకాలపై ఉన్న ఆసక్తితో తరచూ నాటికలు, నాటక ప్రదర్శనల్లో పాల్గొంటూ రంగస్థలంపై తన ప్రతిభను చాటేవారు. కాలక్రమంలో కోటకి రంగస్థలం మాత్రమే కాదు, వెండితెరపై నటించాలన్న తపన కలిగింది.

ఈ ఆశయంతో చిన్ననాటి కలలను పెద్దదిగా చేసుకుంటూ, ఒకసారి రవీంద్రభారతిలో నాటక ప్రదర్శనలో పాల్గొన్నారు. అప్పుడు దర్శకుడు క్రాంతికుమార్ ఆయన ప్రతిభను గమనించి, 'ప్రాణం ఖరీదు' సినిమాతో కోట శ్రీనివాసరావును చిత్రపరిశ్రమకు పరిచయం చేశారు. అక్కడినుంచి కోట నట ప్రయాణం మరో దశ తిరిగింది. అభ్యుదయ దర్శకుడు టి. కృష్ణ రూపొందించిన 'రేపటి పౌరులు' చిత్రంతో కోటకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఆ సినిమాతో ఆయన వెనక్కి తిరిగి చూసుకోలేదు. అనంతరం వరుస అవకాశాలు తలుపుతట్టాయి. విలనిజానికి కొత్త నిర్వచనం ఇచ్చారు కోట శ్రీనివాసరావు. మొదట లక్షలు లెక్కబెట్టిన ఆయన, ఇప్పుడు వెండితెరపై కోట్లాది అభిమానులను లెక్కించే స్థాయికి ఎదిగారు.

**విలనీజానికి కొత్త దారులు...**

సినిమా ప్రపంచంలో హీరో అంటే శౌర్యానికి ప్రతీక. విలన్ అంటే క్రౌర్యానికి చిహ్నం. ఈ రెండు భావాల మధ్య ఎప్పటినుంచో యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఎస్వీ రంగారావు, రాజనాల, నాగభూషణం, సత్యనారాయణ, రావు గోపాలరావు వంటి ఎందరో మహానటులు ప్రతినాయక పాత్రలకు ప్రత్యేకత తెచ్చారు. వారు ఏకఛత్రాధిపత్యం ప్రదర్శించినా, కాలక్రమేణా విలనిజంలో ప్రేక్షకులు కొత్తదనాన్ని కోరుకున్నారు. ఆ సమయంలోనే కోట శ్రీనివాసరావు రంగంలోకి వచ్చి విలనీజానికి కొత్త దారులు తెరిచారు. సంప్రదాయ విలన్లకు భిన్నంగా, హాస్యాన్ని మేళవించి, యాసలతో, వ్యక్తిగత శైలితో విలన్ పాత్రలలో ఒదిగి ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించారు. ఈ ప్రయాణంలో కోట శిఖరస్థాయికి చేరుకున్నారు.

**'కోట' కోసం పట్టుబట్టిన చిరంజీవి..**

'ప్రతిఘటన' సినిమాలో గుడిసెల కాశయ్యగా వచ్చి అనతి కాలంలోనే అందరివాడై ప్రేక్షకుల గుండెల్లో గుడికట్టుకున్నాడు. అగ్రహీరోగా ఎదుగుతున్న చిరంజీవి తన సినిమా ఖైదీ నెంబర్ 786లో విలన్ పాత్రలో కోట శ్రీనివాసరావే చేయాలని పట్టుబట్టారంటే ఆయన అప్పట్లో ఆయన ఛరిష్మా ఏంటో అర్థమవుతోంది.

**రామోజీ రావు 'ప్రతిఘటన' కోట నట జీవితానికి మలుపు...**

తెలుగు సినిమా పరిశ్రమలో ఎందరో విలన్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. అందులో చాలా తక్కువ మంది విజయవంతం అయ్యారు. అందులో కోట శ్రీనివాసరావు ఒకరు. రామోజీరావు నిర్మించిన ఉషాకిరణ్ మూవీస్‌లో వచ్చిన 'ప్రతిఘటన' చిత్రం ఆయన సినీ జీవితంలో ముఖ్యమైన మలుపు. సామాజిక చైతన్యాన్ని ఊపిరి పోసిన ఆ చిత్రంలో కోట నటన ప్రేక్షకులను మరిచిపోలేని రీతిలో ఆకట్టుకుంది."తమ్మీ నేను మినిస్టర్ కాశయ్యను మాట్లాడతాండ" అంటూ ప్రతిఘటనలో తెలంగాణ యాసలో పలికిన కోట శ్రీనివాసరావు డైలాగ్స్ అప్పట్లో ప్రేక్షకులను రంజింపజేశాయి. ఆయన అభినయం, డైలాగ్ డెలివరీ, హావభావాలు సినీ పరిశ్రమను ఆశ్చర్యపరిచాయి. వరుస సినిమాల్లో విలన్, కామెడీ పాత్రల్లో తనదైన శైలిని చూపిస్తూ మెప్పించారు.

**పీనాసి లక్ష్మీపతి..**

'అహనా పెళ్లంట'లో పీనాసి లక్ష్మీపతి పాత్ర ద్వారా కోట మరోసారి తన విలక్షణతను చాటుకున్నారు. బతికున్న కోడిని వేలాడదీసి తినేంత పిసినారితనం చూపించడం, బస్టాండులో టీ అమ్ముతూ బావమరిదిని వేధించటం ఇలా కామెడీ టైమింగ్తో ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచేశారు. ఈ తరహా నటనలో కోటకు కోటే సాటి అనడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు.

**విలనీజానికి పరాకాష్ట గణేష్...**

కోట శ్రీనివాసరావు నటనలో అసలైన విలనీజం పరాకాష్టకు చేరిన సినిమా అంటే సినిమా 'గణేశ్' అని చెప్పక తప్పదు. హై ఓల్టేజీ విలనీజానికి ప్రతిరూపం కోటే. ప్రజల ప్రాణాలను జలగలా పీల్చే ఆరోగ్యమంత్రి సాంబశివుడిగా ఆయన పాత్రలో చూపిన క్రూరత్వం, తీవ్రత, ప్రేక్షకులను హత్తుకునేలా ఉండేది. ఒంటికంటి రాక్షసుడిలా, భేతాళ మాంత్రికుడిలా భయంకరమైన రూపంతో కోట తెరపై కనిపించిన ఉగ్రూతలూగించారు. ఆ పాత్రలో ఆయన అభినయం చూస్తే, ఒళ్లు గగుర్పాటుకు లోనవుతుంది.



**సూపర్ హిట్ కాంబినేషన్ కోట శ్రీనివాసరావు - బాబు మోహన్..**

తెలుగు సినీ ప్రేక్షకులకు హాస్యానికి, వినోదానికి మరో పేరుగా నిలిచిన జంట కోట శ్రీనివాసరావు, బాబు మోహన్. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. బాబు మోహన్ తన మామూలు హావభావాలతో, కోట శ్రీనివాసరావు తన టైమింగ్ డైలాగులతో కలిసి తెరపై వచ్చిన ప్రతిసారీ ప్రేక్షకులకి నవ్వులు ఆపుకోలేని పరిస్థితి. అప్పట్లో ఈ జోడీ నటిస్తే సినిమాకు విజయం ఖాయమని నిర్మాతలు భావించేవారు. అసలు, బాబు మోహన్%-%కోట కలయిక సినిమాల్లో ఉంటుందంటేనే ప్రేక్షకులు ముందస్తుగా ఓ అంచనాతో థియేటర్లకి వెళ్లేవారు. భావోద్వేగ సన్నివేశంలోనైనా ఈ జంట తనదైన ముద్ర వేస్తూ వచ్చింది. కోట నటనలో ఉన్న క్లాస్, బాబు మోహన్ కామెడీలో ఉన్న మాస్ కలిసిపోయినప్పుడు తెలుగు సినిమా ప్రేక్షకులకు ఓ ప్రత్యేక అనుభూతి.

**మాటలే కాదు, పాటలు కూడా పాడిన బహుముఖ ప్రజ్ఞాశాలి...**

కోట శ్రీనివాసరావు తన మాటలతో, డైలాగ్‌లతోనే కాదు పాటల రూపంలో కూడా ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయారు. ఆయనకు మాటలు రాసిన దర్శకులే, కొన్ని సందర్భాల్లో పాటలు కూడా కట్టారు. 1993లో విడుదలైన 'మనీ' సినిమాలో కోట శ్రీనివాసరావు మీద ప్రముఖ స్వరకర్త చక్రవర్తితో కలిసి "భద్రం బీ కేర్‌ఫుల్ బ్రదర్" అనే పాటను చిత్రీకరించారు. ఆ గానం అంత సహజంగా, అచ్చంగా కోట స్వరంలా వినిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. అప్పట్లో ఆ పాట యువతలో మంచి హిట్ అయింది.అదే తరహాలో, పవన్ కల్యాణ్ నటించిన 'గబ్బర్ సింగ్' చిత్రంలో "మందుబాబులం మేము మందుబాబులం" అనే పాటను కోట స్వయంగా పాడారు. కేవలం సినిమా కోసం కాకుండా, మందుబాబుల్లో నిజంగానే ప్రత్యేకంగా గుర్తుండిపోయేంతలా ఆ పాటకూ, కోట గాత్రానికి క్రేజ్ వచ్చింది.

**తెలంగాణ యాసలో ఏదో తెలియని గమ్మత్తు ఉంది..**

అన్ని యాసల్లో తెలంగాణ యాస అంటే మక్కువ ఎక్కువ అంటారు కోటా. సినిమాల్లో తెలంగాణ మాండలికం ఫేమస్ కావడానికి కోటా చేసిన కృషి చాలానే ఉంది. అలా చేసినందుకు ఎన్ని విమర్శలు వచ్చినా.. తెలంగాణా యాసలో ఏదో తెలియని గమ్మత్తు ఉంది అంటారు శ్రీనివాస రావు. ఓ సందర్భంలో.. ఈ యాసనే తనకు భిక్ష అని.. స్టార్టింగ్ నుంచి తనకు దానితోనే పేరొచ్చిందని చెప్పారు. అయితే తనికెళ్ల భరణి లాంటి వారు.. అచ్చమైన తెలంగాణ యాస మాట్లాడినా.. తనకే పేరొచ్చిందనేవారు. ఎందుకంటే.. తాను మాట్లాడిన దాంట్లో ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందనే వారు కోటా.

**తండ్రి పాత్రలకు తనదైన ముద్ర...**

కేవలం ప్రతినాయకునిగా మాత్రమే కాకుండా, తండ్రి పాత్రల్లోనూ కోట శ్రీనివాసరావు తనదైన ముద్ర వేసారు. ముఖ్యంగా 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే' సినిమాలో ఆయన చెప్పిన "అవసానదశలో తండ్రికి అన్నం పెట్టేవాడే కొడుకు" అనే డైలాగ్ ప్రేక్షకుల హృదయాలను తాకకుండా ఉండలేదు. ఆ పదాలు వినిపించిన ప్రతిసారీ ప్రతి ఒక్కరి మనసులో ఓ భావోద్వేగం కలుగుతుంది. బొమ్మరిల్లులో సిద్ధార్థ్‌కు మామగా, జెనీలియా తండ్రిగా కనిపించారు. సున్నితమైన భావోద్వేగాలతో కూడిన పాత్రలో ఆయన నటించారు. చింతకాయల రవిలో కూడా ఆయన తండ్రి పాత్రకు మంచి మార్కులే పడ్డాయి. ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు సినిమాలో వెంకటేశ్ తండ్రిగా కోట పండించిన హాస్యం, భావోద్వేగాలు ప్రేక్షకులకను కట్టిపేడేశాయి.

కాలంతో మారిన విలన్ పాత్రలకు కోట శ్రీనివాసరావు తనదైన శైలిని జోడించారు. పాత్ర ఏదైనా, ఒక ప్రత్యేక బాడీ లాంగ్వేజ్, మేనరిజం ఉండటం కోట ప్రత్యేకత. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో 750కి పైగా చిత్రాల్లో నటించటం అనేది సర్వసాధారణం కాదు. అది కోట శ్రీనివాసరావు శ్రమ, పట్టుదల, నటనా ప్రతిభకు నిదర్శనం. ఆయన పేరు వినగానే సాధారణ ప్రేక్షకుడికీ ఇంట్లో ఒక పెద్ద మనిషి, దగ్గరి మనిషి గుర్తొస్తారు. మధ్యతరగతి జీవన శైలికి ఆయన పాత్రలు అద్దం పట్టినట్లుగా ఉంటాయి. పేదింటి బాబాయ్, పిసినారి పిన్ని, కరుడుగట్టిన మావయ్య, నమ్మకమైన నాయకుడు, తాత, క్రమశిక్షణ గల ఇంటి పెద్ద ఇలా అనేక పాత్రలలో జీవించారు.ఇతర నటులతో పోలిస్తే కోట శైలి పూర్తి భిన్నమైనది. ప్రతి పాత్రలో కొత్త మోడ్, కొత్త మేనరిజం చూపిస్తూ ప్రేక్షకులను మెప్పించారు. ప్రతినాయక పాత్రలకు ఆయన ఆధునిక నిఘంటువు అనే అభిప్రాయాన్ని తెలుగు సినీ పరిశ్రమ కూడా, ప్రేక్షక లోకం కూడా అంగీకరిస్తుంది.

కోట శ్రీనివాసరావు తరహా నటుడు సినీ ప్రపంచంలో అరుదుగానే కనిపిస్తారు. అందుకే ఆయన అలీ నుంచి అమితాబ్ వరకు ఇష్టమైన నటుడుగా నిలిచారు. తెలుగు ప్రజల గుండెల్లో చెక్కుచెదరని స్థానం ఏర్పరచుకున్నారు. 40 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని సజావుగా నడిపించి, ఎన్నో పాత్రలకు జీవం పోసిన మేటి నటుడిగా గుర్తింపు పొందిన కోట శ్రీనివాసరావు మరో నట ప్రస్థానానికి నాందివాక్యం పలికేందుకు దివికేగారు.

## తీన్మార్ మల్లన్నను వదిలిపెట్టేది లేదు: ఎమ్మెల్సీ కవిత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న)పై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికు ఎమ్మెల్సీ కవిత ఫిర్యాదు చేశారు. వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం జూబ్లీహిల్స్‌లోని గుత్తా నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. "తెలంగాణలో ఆడబిడ్డలంటే ఎంతో గౌరవం ఉంటుందన్నారు. బీసీ బిడ్డల్లో గౌరవించే అవకాశం మెండుగా ఉంటుందన్న కవిత.. రాజకీయాల్లో మహిళలపై పురుష పదజాలం వాడడంతో రాజకీయాల్లోకి మహిళలు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు.

"తెలంగాణ జాగృతి విషయంలో బీసీ రిజర్వేషన్ల అమలుకై పోరాటం చేస్తూనే ఉన్నాం. మీరు బీసీ బిడ్డా కాబట్టి ఏదీ పడితే అదీ మాట్లాడితే సరికాదు. తీన్మార్ మల్లన్న మీరు మాట్లాడిన మాటలకు మావాళ్ళకు కోపం వచ్చి నిరసన చేశారు. ఇంత మాత్రనికే గన్‌ఫైర్ చేసి చంపేస్తారా!??. ఒక ఆడబిడ్డ ప్రశ్నిస్తే సహించలేకపోతున్నారా !?. నేను ఊరుకునే ప్రసక్తే లేదు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి. లేదంటే మీరు వెనకనుండి మాట్లాడించారని భావించాల్సి ఉంటుంది. వెంటనే చర్యలు తీసుకోవాలి" అని కవిత డిమాండ్ చేశారు.

"ఇప్పుడు సెషన్స్ లేవు కాబట్టి.. మీరు ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు చేయాలని చైర్మన్ సూచించారు. వెంటనే తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ సభ్యత్వం నుండి సస్పెండ్ చేయాలి. 24 గంటలు గడిచిన ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. ఎమ్మెల్సీ మహిళా నేతపై చేసిన వ్యాఖ్యలను పట్టించుకోకపోతే.. మిగతా సాధారణ మహిళల పరిస్థితి ఏంటీ? సీఎం, డీజీపీకీ రిక్వెస్ట్ చేస్తున్నా.. ఫైరింగ్ మీద పూర్తి ఎంక్వైరీ చేయాలి. గతంలో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు మహిళా జర్నలిస్టులను అరెస్టు చేశారు. తీన్మార్ మల్లన్న ఎవరు అసలు.. నన్నెందుకు అడ్డుకుంటాననీ అరుస్తూ గోలా గోలా చేస్తున్నాడు" అంటూ కవిత వ్యాఖ్యానించారు.

కాగా, ఆదివారం తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి కార్యకర్తలు దాడి చేసిన ఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. కాగా, 3.30 గంటలకు డీజీపిని కలిసి కవిత ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. మేడిపల్లిలోని తీన్మార్ మల్లన్న ఆఫీస్‌లో ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. దీంతో మల్లన్న గన్‌మెన్ గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరిపారు.

మలన్న కార్యాలయానికి చేరుకున్న పోలీసులు.. పరిస్థితిని అదుపు చేశారు. ఇరువర్గాలను ఆఫీస్ నుంచి పంపించివేశారు. కవిత చేపట్టిన బీసీ ఉద్యమాన్ని తప్పుబడుతూ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జాగృతి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిపై స్పందించిన మల్లన్న తనపై కవిత అనుచరులు హత్యాయత్నం చేశారంటూ ఆరోపించారు. హత్యాయత్నాన్ని ఆపేందుకు తన గన్ మెన్ గాల్లోకి కాల్పులు జరిపారన్నారు.

# తెలంగాణలో కల్లు బ్యాన్..?

(మొదటి పేజీ తరువాయి)
సంస్కృతిలో కల్లు ఓ భాగంగా వస్తోంది. కానీ ఇటీవల కాలంలో కల్లు అంటే కేవలం కల్లు మాత్రమే కాదు అదో రసాయనం. అదో కెమికల్ మిశ్రమంగా మారిపోయింది.

ఇటీవల హైదరాబాద్ లో జరిగిన మిస్ వరల్డ్ అందాల పోటీల్లో సుందరీమణులు మన తెలంగాణ తాటి కల్లు తాగి సూపర్ ఉంది అని మెచ్చుకున్నారు. అలా ఓ వైపు మన రాష్ట్ర ప్రభుత్వం మన సంస్కృతి, సంప్రదాయ వంటకాలను ప్రపంచానికి పరిచయం చేస్తోంది. గత బీఆర్ఎస్ హయాంలోనూ హైదరాబాద్ లాంటి నగరాల్లో నీరా కేఫ్ లు పెట్టి మరీ అప్పటి ప్రభుత్వం కల్లును ప్రోత్సహించింది.

కానీ ఇటీవల కొందరు మాత్రం డబ్బు కోసం స్వచ్ఛమైన కల్లును విషపూరితంగా మారుస్తున్నారు. రసాయనాలు కలిపి కల్లు అని పేరు పెట్టి అమ్మేస్తున్నారు. అటు నగరాల్లోనూ.. ఇటు పల్లెల్లోనూ ఇప్పుడు ఇదే దందా నడుస్తోంది. ముచ్చటపడి తెలియక ఈ రసాయన కల్లు తాగి.. ఏకంగా ప్రాణాలే కోల్పోతున్నారు. ఇందుకు నిదర్శనమే ఇటీవల కూకట్ పల్లిలో జరిగిన ఘటన.

హైదరాబాద్ కూకట్‌పల్లి లో ఇటీవల కల్తీ కల్లు ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. కల్తీ కల్లు తాగి ప్రాణాలు విడిచిన వారి సంఖ్య 9 కి చేరింది. ఇక మరో 50 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో ఇంకా చికిత్స పొందుతూ ఉన్నారు. మృతుల సంఖ్య పెరుగుతుండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.



మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా కల్లు కాంపౌండ్ లపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. కల్లు కాంపౌండ్ ల నిర్వహణ, కల్లు అమ్మకాలపై పరిశీలన చేస్తున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 3 కల్లు కాంపౌండ్ లపై ఇప్పటికే కేసులు నమోదు చేశారు. అటు ముషీరాబాద్ లో అనుమతులు లేని కల్లు కాంపౌండ్ ను అధికారులు సీజ్ చేశారు.

ఇదిలా ఉంటే తెలంగాణలో కల్తీ కల్లు విచ్చలవిడిగా విక్రయిస్తున్న నేపథ్యంలో కల్లును బ్యాన్ చేయాలని పలు సంఘాలు పట్టుబడుతున్నాయి. ప్రజల ప్రాణాలు తీస్తున్న ఈ కల్లును రాష్ట్రంలో నిషేధించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు. మరి తాజా పరిణామాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై ఆదివారం నాడు దాడి జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మేడిపల్లిలోని తీన్మార్ మల్లన్న ఆఫీసుపై దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. గత కొన్ని రోజుల నుంచి కవిత బీసీ ఉద్యమానికి, బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలను, బీసీ సంఘాలను కలిసి 42 శాతం రిజర్వేషన్ల కోసం మద్దతు కూడగడుతున్నారు.

ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవిత చేస్తున్న బీసీ ఉద్యమం అంతా నాటకమేనని తీన్మార్ మల్లన్న తప్పుపట్టారు. మరింత హద్దు దాటి కవితపై వ్యక్తిగతంగా సైతం తీన్మార్ మల్లన్న తీవ్ర వ్యాఖ్యలు చేశారని జాగృతి సభ్యులు, ఆమె అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వేమైనా బీసీవా, బీసీలకు ఏమొస్తే నీకెందుకు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిపల్లిలోని తీన్మార్ మల్లన్న ఆఫీసు మీద దాడి చేసి, ఫర్నిచర్, కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. తమ ఆఫీసుపై జరుగుతున్న దాడిని అడ్డుకునేందుకు, పరిస్థితిని అదుపు చేసేందుకు తీన్మార్ మల్లన్న గన్ మెన్ గాల్లోకి కొన్ని రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దాడులకు పాల్పడిన ఆందోళనకారులను అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు.

**కాల్చిపడేస్తా అని ఆందోళనకారులకు గన్ మెన్ వార్నింగ్..**

ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మేడిపల్లిలోని ఎమ్మెల్సీ కార్యాలయంపై తెలంగాణ జాగృతి కార్యకర్తలు, ఆమె అనుచరుల వంద మంది వరకు వెళ్లి దాడి చేశారు. ఆఫీసులో ఫర్నీచర్ ధ్వంసం చేస్తూ, దాడులకు దిగిన సమయంలో డోర్లు మూసివేసి ప్రాణరక్షణ కోసం ప్రయత్నించారు. డోర్ అద్దాలు పగలగా అందులోనుంచి గన్ ఎక్కుపెట్టి గన్ మెన్ ఆందోళనకారులను హెచ్చరించారు. ఎవరైనా ముందుకొస్తే కాల్చిపడేస్తాను అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ గన్ మెన్ హెచ్చరించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఏసీపీ, సీఐ, మేడిపల్లి పోలీసులు తీన్మార్ మల్లన్న ఆఫీసుకు వెళ్లి పరిశీలించారు. ఘటన వివరాలను ఎమ్మెల్సీ ఆఫీసు సిబ్బందిని అడిగి తెలుసుకుంటున్నారు.

తీన్మార్ మల్లన్న ఆఫీసులో రక్తపు మరకలు..

కొందరు ఆందోళనకారులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీసులోకి చొరబడి హంగామా చేశారు.



కొంత సమయంపాటు ఆఫీసులో బీభత్సం సృష్టించారు. గన్ మెన్ కాల్చిపారేస్తా అని హెచ్చరించినా ఆందోళనకారులు వెనక్కి తగ్గకుండా ఫర్నీచర్ ధ్వంసం చేస్తూ ముందుకు దూసుకెళ్లారు. ఆఫీసులో చాలా వరకు రక్తపు మరకలు కనిపించడం కలకలం రేపుతోంది. ఈ దాడుల్లో, గన్ మెన్ కాల్పుల్లో కొందరికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. గాయపడిన వారికి తీవ్ర రక్తస్రావం కావడంతో తీన్మార్ మల్లన్న ఆఫీసులో రక్తపు మరకలు కనిపిస్తున్నాయి.

# పదేళ్ల తర్వాత.. కొత్త రేషన్‌కార్డులు

(మొదటి పేజీ తరువాయి)
**సామేల్ తదితరులు ఈ సభలో పాల్గొంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..ఈ జనవరి 26 తర్వాత మొదలైన కొత్త కార్డుల జారీ ప్రక్రియ నిరాటంకంగా సాగుతోంది. ఇప్పటి వరకు కొత్తగా జారీ చేసిన, చేస్తున్న కార్డుల సంఖ్య 5,61,343. పాత కార్డుల్లోని డూప్లికేట్ పేర్లు తొలగించిన తర్వాత..ప్రస్తుతం కార్డుల్లో సభ్యుల సంఖ్య 3,09,30,911గా తేల్చారు.**

**ఇంత పెద్ద మొత్తంలో ఇప్పుడే...**

పదేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం రేషన్‌కార్డుల స్థానంలో జాతీయ ఆహారభద్రత చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కింద ఆహార భద్రత కార్డులను జారీ చేసింది. అప్పట్లో రాష్ట్రంలో సుమారు 55 లక్షల కార్డులను మాత్రమే కేంద్ర ప్రభుత్వం హాజారీ చేయగా, ఎన్ఎఫ్ఎస్ఏ కార్డులతో సంబంధం లేకుండా మరో 30 లక్షల కార్డులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. తర్వాత జరిగిన పరిణామాల్లో అప్పుడప్పుడు జారీ చేసిన కార్డులు, తొలగించిన కార్డులు పోగా 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి రాష్ట్రంలో 89.95 లక్షల ఆహార భద్రత కార్డులు ఉన్నాయి.

కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వ చ్చిన తర్వాత జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కొత్త కార్డుల జారీ ప్రకటన చేశారు. అప్పటి నుంచి మే 23వ తేదీ వరకు కొత్తగా 2.03 లక్షల కార్డులు జారీ అయ్యాయి. ఆ తర్వాత 24 మే నుంచి ఇప్పటి వరకు మరో 3.58 లక్షల కార్డులను ఆన్‌లైన్‌లో జారీ చేశారు.



దీంతో ఇప్పటి వరకు జారీ చేసిన కార్డుల సంఖ్య 5,61,343గా తేల్చారు. దీంతో రాష్ట్రంలో ఉన్న రేషన్ కార్డుల సంఖ్య 95,56,625గా పౌరసరఫరాల శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్త సభ్యులను చేర్చుకుంటూ, పాత రేషన్‌కార్డుల్లోని ఉమ్మడి కుటుంబాల్లో పెళ్లిళ్లు అయిన వారిని, ఇళ్లల్లో లేని వారిని తొలగించగా, రాష్ట్రంలో రేషన్ పొందేందుకు అర్హులుగా 3.09 కోట్లుగా నిర్ధారించినట్టు పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది.

**పది జిల్లాల్లో అత్యధిక కార్డులు**

పది జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు ఎక్కువగా పంపిణీ చేయబోతున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 50,102 కొత్త రేషన్ కార్డులు రాబోతున్నాయి. ఆ తర్వాత కరీంనగర్‌లో 31,772 కొత్త కార్డులను ఇవ్వబోతున్నారు. కొత్త కార్డుల జారీ తర్వాత అత్యధికంగా 6,67,778 రేషన్‌కార్డులు ఉన్న జిల్లాగా హైదరాబాద్, అతి తక్కువ కార్డులు కలిగిన జిల్లాగా 96,982 కార్డులతో ములుగు ఉంది.

**5,61,343 కార్డుదారులకు ప్రయోజనం: మంత్రి ఉత్తమ్**

రాష్ట్రంలో కొత్తగా హా5,61343 రేషన్‌కార్డులు అందజేస్తున్నామని హామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. తద్వారా 45,34,430 మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. రాష్ట్రంలో పదేళ్ల తర్వాత ఇంత పెద్ద ఎత్తున రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం తమదేనని వెల్లడించారు. పాతకార్డుల్లో పేర్ల చేర్పు ద్వారా మరో 28,32,719మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం
14.0.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## నిధులు కోసం మంత్రిని కలిసిన వినయ్ రెడ్డి



**ఆర్మూర్, విశాలభారతి:**
ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఆదివారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి హైదరాబాదులో కలిసి నిధులు ఇవ్వాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## రాజేంద్రనగర్ బీసీ సంఘం అధ్యక్షుడిగా
# గోపాల్ ముదిరాజ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
నియోజక వర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బండ్లగూడ జాగీర్ ఆదర్శనగర్ కాలనీకి చెందిన గోపాల్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ ల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని, అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నించాలని కోరారు. గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రాజేంద్ర నగర్ నియోజకవర్గం బీసీల కోసం అభ్యున్నతి కోసం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు విక్రమ్, శ్యామ్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా
# కార్యకర్తలు పనిచేయాలి

### ఇన్చార్జి తోటకూరి పాండు కృష్ణ

**పాలకుర్తి, విశాలభారతి:**
నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం, సింగరాజుపల్లి ఎంపీటీసీ కస్టర్ సమావేశంలో దేవరుప్పుల మండల సింగరాజు పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూరి.పాండుకృష్ణ, పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, సింగరాజుపల్లి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలలో పార్టీ కార్యకర్తలందరూ, ఐక్యమత్యంతో పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ పెద్ద మల్లారెడ్డి, కొంగరి రాములు,అటికం ఎల్లయ్య, ఊట్ల.శివ, కొండ చిన్న మల్లారెడ్డి, అటికం నరసయ్య, జాటోత్ చంద్రయ్య, నల్ల యాదగిరి,అటికం పెద్ద అంజయ్య, తాళ్ల పెల్లి బిక్షపతి, నల్ల పవన్, జోగు మల్లయ్య, మట్ట రాములు, మడిపెల్లి యాదగిరి, భూమండ్ల సత్తయ్య, వట్టి పెల్లి. నరసింహ్మా మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## బెంజ్ కారుకు అంటుకున్న మంటలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
బెంజ్ కార్ కు మంటలు అంటుకున్నాయి. ఈ సంఘటన ఆదివారం ఉదయం 11 గంటల సమీపంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ సిఐఎస్ఎఫ్ చెక్ పోస్ట్ సమీపంలో జరిగింది. ఎయిర్ పోర్టు అవుట్ పోస్టు ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం.. హైదరాబాదు నగరానికి చెందిన శ్రీకాంత్ చౌదరి వోల్వో డీజిల్ కారులో ఎయిర్పోర్ట్ కు వెళ్తున్నాడు. ఎయిర్ పోర్టు దగ్గరలో ఉన్న సిఐఎస్ఎఫ్ చెక్పోస్ట్ దగ్గర వాహనాన్ని నిలిపాడు. బెంజ్ కారు ఇంజిన్ లో నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే వాహనం నడుపుతున్న శ్రీకాంత్ చౌదరి అనే వ్యక్తి కిందికి దిగాడు. కొద్దిసేపట్లోనే మంటలు భారీగా చెల్లరేగాయి పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలలో వారికి ప్రమాదం జరగలేదు.



## ప్రజలంతా సంతోషంగా మెలగాలి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఆషాడ బోనాలు సందర్భంగా మైలార్ దేవరపల్లి డివిజన్ లోని మైలార్దేవ్పల్లి విలేజ్ లో ఆదివారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

# ప్రతి భారతీయుడు రాజ్యాంగం చదవాలి

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ఫలితమే మన తెలంగాణ రాష్ట్రం
- బోడుప్పల్లో 334వ వారం అంబేద్కర్‌కు జ్ఞానమాల
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు



**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 334వ ఆదివారం జ్ఞానమాల ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాపోలు రాములు,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి,మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి రూపొందించిన మన రాజ్యాంగం ఫలితంగానే ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా భిన్నత్వంలో ఏకత్వంగా, స్వేచ్ఛగా ప్రజాస్వామ్యతంగా సమాన హక్కులను కలిగి ఉన్నామని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితంగానే మనకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని,నేటి యువకులు రాజకీయ నాయకులు ప్రతి భారతీయుడు రాజ్యాంగమే తప్పనిసరిగా చదవాలని సూచిస్తూ 334 వారాలుగా విజయవంతంగా అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పిస్తూ ఆయన ఆశయాల కోసం కృషి చేస్తున్న నత్తి మైసయ్యను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు బండారి సాయి, గరుగుల యాకయ్య, సవరపు బయన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాలు

**అమ్మవారికి మొక్కలు సమర్పించుకున్న భక్తులు**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీలోని మహంకాళి అమ్మవారి దేవాలయంలో భక్తులు బోనాలను సమర్పించి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గౌడ బస్తి వాసులు అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు తాళ్ల మనీ సాయి గౌడ్, తాళ్ల భాను ప్రకాష్ గౌడ్, గంగాపురం శేఖర్ గౌడ్, ముఖేష్, శేఖర్, శివ, కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా అమ్మవారి తొట్టెల ఊరేగింపు

**సికింద్రాబాద్,విశాలభారతి:**
సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతర సందర్భంగా తొట్టెల ఊరేగింపులు ఘనంగా జరిగాయి. సీతాఫల్మండి డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీ రోడ్ నెంబర్ వన్ లో అమ్మవారి తొట్టెల ఊరేగింపు కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి తొట్టెలకు నిర్వాహకులు భరత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందిరానగర్ కాలనీ రోడ్ నెంబర్ వన్ నుండి అమ్మవారి తొట్టెల ఊరేగింపు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో



ఆర్గనైజర్ భరత్, రంజిత్, వెంకట్ నారాయణ, నగరపు శ్యామ్, సందీప్ కుమార్, సునీల్ కాంతారావు, మోహన్, నగరపు కనకరాజు, గుణాకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీసీ
# నేత పానగంటి విజయ్ గౌడ్

**మునుగోడు, విశాలభారతి:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పిసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపిన బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానగంటి విజయ్ గౌడ్ . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ ప్రతినిధుల,వివిధ సంఘాల బీసీ నాయకులు ముఖ్యమంత్రి , పీసీసీ అధ్యక్షుడు లను కలిసి అభినందించడం జరిగింది అని అన్నారు. బీసీ రిజర్వేషన్ ల చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు



తెలియజేశారు. స్థానిక ఎన్నికలు పూర్తయ్యే వరకు బిసి లు,బిసి సంఘాలు అప్రమత్తంగా ఉండి హక్కులను సాధించుకోవాలని కోరారు. బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉంటే అన్ని రాజకీయ పార్టీలు 42 శాతం రిజర్వేషన్ లకు మద్దతుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్ తదితర బిసి నేతలు పాల్గొన్నారు.

## సీఎం సభకు భారీగా
# తరలి రావాలి

అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పేరాల నరేష్

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నేడు జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పేరాల నరేష్ కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా నూతన రేషన్ కార్డుల మంజూరు తో పాటు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు నిదర్శనంగా నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి ప్రజలు వేలాదిగా తరలి రావాలని సభ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

– తిరుమలగిరి, విశాలభారతి



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం
14.0.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily

## తీన్మార్ మల్లన్న పై దాడిని ఖండిస్తున్నాం



**చౌటుప్పల్, విశాలభారతి:** బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ఆదివారం రోజున హైదరాబాదులో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీసు పై జరిగిన దాడిని ఖండించారు. బీసీల రాజకీయ చైతన్యం కోసం ఉద్యమిస్తున్న వారిపై ఇలాంటి దాడులు, కొన్ని రాజకీయ పార్టీల వారు కుట్రపూరితంగా చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు సెక్యూరిటీ పెంచి, హాత్యయత్నానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





# క్రీడాకారులే నిజమైన హీరోలు

**ఆర్మూర్, విశాలభారతి:** న సమాజంలో నిజమైన హీరోలు అంటే క్రీడాకారులేనని ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు. పంజాబ్ రాష్ట్రం చండీగడ్ లో నిర్వహించనున్న జాతీయస్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు తెలంగాణలోని 23 జిల్లాల నుండి వచ్చిన సీనియర్ మహిళ, పురుషుల , ఎంపిక ప్రక్రియ ఆదివారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పర్యవేక్షణలో, నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎందుకంటే క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడమే కాకుండా సమాజంలో మంచి గుర్తింపుని ఇస్తుందన్నారు' అన్ని క్రీడల కన్నా కబడ్డీ క్రీడ చాలా కష్టతరమైందన్నారు. ఇలాంటి ఆటను ఎంచుకొని వివిధ జిల్లాల నుండి జాతీయస్థాయి ఎంపిక కొరకు వచ్చిన సీనియర్ మహిళ పురుషుల క్రీడాకారులను అభినందించారు. అలాగే ఈ ఎంపిక ప్రక్రియ లో పాల్గొన్న రాష్ట్ర కమిటీ అసోసియేషన్ సభ్యులు కోశాధికారి బాబన్న, మరియు రాష్ట్ర కమిటీ సలహాదారు అమర్నాథ్ రెడ్డి, రిటైర్డ్ డిసిపి జిల్లా కమిటీ అధ్యక్షులు గంగ మోహన్ చక్రు, కార్యదర్శి మోహన్ దాస్, లైన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ మ్యాదరి రాజన్న, కొక్కుల రమాకాంత్, ఎస్ గంగాధర్, నగేష్, మునిరాజ్, రాకేష్, మరియు ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు, రాంప్రసాద్, కె.వి రమణ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో వనభోజనాల సందడి

**ఆర్మూర్, విశాల భారతి:** నియోజకవర్గంలోని గ్రామాలలో ఆదివారం వనభోజనాల సందడి నెలకొంది. ఉదయం గ్రామస్తులు డప్పు చప్పుల్లతో వెళ్లి గంగాజలం తీసుకువచ్చి గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. అనంతరం గ్రామాల్లోని ప్రజలు కుటుంబ సమేతంగా వనభోజనాలు చేయడానికి పచ్చని పకృతి వద్దకు వెళ్లారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వనభోజనాలకు వెళుతుంటామని గ్రామ ప్రజలు తెలిపారు.


## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి- కీసర సిఐ



**కీసర, విశాలభారతి:** కీసరలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 180వ జ్ఞాన మాల కార్యక్రమనికి ముక్య అతిథిగా విచ్చేసిన కీసర ఇన్స్పెక్టర్ కస్తురాజ్ శ్రీనివాస్. కీసర మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వారం వారం జ్ఞానమాల కార్యక్రమాం నిర్వహిస్తారు. అంబేద్కర్ విగ్రహానికి పూవుల మాల వేసిన కీసర ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అనంతరం సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్ ప్రధాన కార్యదర్శి తుడం శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కి అంబేద్కర్ చిత్రపటని అందజేశారు.

ఈ సంధర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 180వ జ్ఞానమాల కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకువెళ్లాలీ ప్రపంచంలోనే గొప్ప మేధా శక్తిమంతుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తుచేశారు. అంబేద్కర్ ఒక్క వర్గానికి చెందిన వారు కాదు అన్ని వర్గాల వారికి చెందిన గొప్ప వ్యక్తి అని అన్నారు.

ప్రతి ఒక్క వ్యక్తికి ఓటు హక్కును కల్పించారు అలాగే రాజ్యాంగ హక్కులు కల్పించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర సెక్టార్ ఎస్ ఐ వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మచ్చాని జంగయ్య యాదవ్, పన్నాల బాల్ రెడ్డి, దమ్మైగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మంగళపూరి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ మంచాల రాజలింగం, బిఆర్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి, అడ్వకేట్ బోడ శ్రీనివాస్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాసుడి మాస కల్యాణం

సర్కిల్ పరిధిలోని మైలార్దేవ్పల్లి డివిజన్లో ఉన్న శ్రీ వెంకన్న గుట్టలో వెలసిన వెంకటేశ్వరుడి ఆలయంలో ఆదివారం శ్రీనివాసుడి మాస కళ్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికులు భారీ సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని వీక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు.

- రాజేంద్రనగర్, విశాలభారతి




# ఘనంగా మహంకాళి పండుగ బోనాలు

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం గొల్లపల్లి గ్రామంలో ఆషాడ మాసం పురస్కరించుకొని మహంకాళి మారమ్మ తల్లిలకు యాదవ కులస్తులు నజర్ బోనం బోనాలు సమర్పించినారు.

గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆషాడ మాసంలో గ్రామంలోకి దుష్టశక్తులు శక్తులు రాకుండా మహంకాళి అమ్మవార్ల దీవెనలు ఉండాలని, ఆషాడ మాసంలో మహంకాళి తల్లికి బోనాలు సమర్పించిన గ్రామస్తులు, ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల దూదిమెట్ల సోమలింగం యాదవ్, దూదిమెట్ల బయన్న యాదవ్, వర్రె కొమురయ్య, యాదవ కులస్తులు, మాజీ సర్పంచ్ కోనేటి సుభాషిని, నర్సయ్య ,మాజీ ఉప సర్పంచి యాకన్న , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీగల వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తీగల సత్యనారాయణ, గ్రామ పెద్దలు తీగల ఐలయ్య, తీగల రామచంద్రు, జక్కి కొండయ్య, కోనేటి సోమయ్య, తీగల సోమయ్య, తీగల లక్ష్మయ్య, తీగల కొండయ్య, కోనేటి వెంకన్న, తీగల సుదర్శన్, కోనేటి వెంకన్న, తీగల పరిషరాములు, తీగల నాగార్జున, పూజారులు పోతుగంటి సోమ రాములు సత్తెమ్మ ,వజ్రమ్మ, జవ్వారపు వీరస్వామి, బట్ట సైదులు, బట్ట వేణు, నూకల యాదగిరి బట్ట దుర్గయ్య, గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# చంద్రుపట్ల పంచాయతీ స్థలం కబ్జా

**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చంద్రుపట్ల పంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవన స్థలాన్ని అదే గ్రామానికి చెందిన గడ్డం సత్యం అనే రైతు ఆక్రమించారు. ఆ స్థలంలో ఆయనకు సంబంధించిన సామాగ్రిని పొందుపరచుకోవడంతో భవన నిర్మాణ పనులు చేపట్టడానికి ఇబ్బందిగా మారిందని, ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ బలంతో ఆ రైతు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారని ఆ ప్రాంతంలోని పలువురు ప్రజలు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత శాఖ అధికారులు పంచాయతీ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.



# ఉచిత వైద్య శిబిరంలో సేవలందిస్తున్న హేమ

**మునుగోడు, విశాలభారతి:** మండల పరిధిలోని రావి గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గుర్రం అంజయ్య కుతూరు (హేమ) ఉచిత కంటి వైద్య శిబిరంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా ఆదివారం రోజున ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఉచిత కంటి ఆపరేషన్లో తన వృత్తిలో భాగంగా వైద్య సహాయాలు అందించారు.